

2లో

## బి.వి.ఆర్.ఐ.టి.లో అంతర్జాతీయ విద్యా సదస్సు



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 30-1-2026 | పేజీలు : 10

## అతి తొందరలో పునఉద్ధరణ రోడ్డుపన్నులు చేపడతాం

### డాక్టర్ పి సంజీవరెడ్డి నారాయణాఖేడ్ ఎమ్మెల్యే.



**కల్హే ర్. 29. జనవరి ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. ప్రజా జ్యోతి ప్రతినిధి నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి తో ఫోన్ లో సంభాషిస్తూ మండల కేంద్రంలో పలు ప్రాంతాలలో రోడ్లు చెడిపోయి చాలా అధ్వానంగా ఉన్నాయని వీటి మరమ్మతులు గురించి ఆరా తీయగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 50 లక్షలు రూపాయలతో చెడిన రోడ్ల మరమ్మత్తులు నిర్వహించడం జరిగిందని సరి అయిన కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. అందుకే పనులలో జాప్యం జరుగుతున్న మాట వాస్తవం త్వరలో రోడ్డు సౌకర్యాన్ని ప్రజలకు అందుబాటులో తెస్తామని గత ప్రభుత్వం హాయంలో కాంట్రాక్టర్ సరైన సమయంలో బి.ఆర్. ఎస్ ప్రభుత్వం బిల్లుంచడకపోవడంతో జాప్యం జరిగిందని తెలిపారు.. గత వర్షకాలంలో కురిసిన వానలకు పలుచోట్ల రోడ్లు తెగి పాడైన సంగతి ప్రజలకు తెలుసు అట్టి రోడ్ల మరమ్మత్తులను తక్షణమే చేయించడం జరిగిందని అతి త్వరలో బీటీ రోడ్లను పూర్తి చేయగలమని. నీటి వసతి సౌకర్యాన్ని అందిస్తున్నామని ఇంద్రమ్మ ఇండ్లు లేని వారికి అర్హత ఉన్న వారికి అందరికీ ఇవ్వడం జరుగుతుందని అలాగే రుణమాఫీలో అర్హత ఉన్న వారికి అందరికీ రుణమాఫీ చేయడం జరిగిందని. వృద్ధులకు వితంతువులకు ఒంటరి మహిళలకు వికలాంగులకు పెన్షన్ సౌకర్యం సకాలంలో అందించగలుగుతున్నామని. నారాయణఖేడ్ నుంచి కల్హే ర్.వరకు బస్సు సౌకర్యాన్ని పునృద్ధరించామని. సిర్గాపూర్. సంజీవన్ రావ్ పేట్ నల్లవాగు బిబిపేట్ ఫతేపూర్ నుంచి పిట్లం వరకు బస్సు సౌకర్యం అందిస్తున్నామని తరాల్లో వాటికి పెంచి యోజనలో ఉన్నామని ప్రజా జ్యోతి ప్రతినిధితో ఫోన్లో సంభాషించారు




2లో

## రైతులకు భూతగాదాలు లేని మెదక్ జిల్లాగా తీర్చి దిద్దాలి

పక్కగా భూమి యొక్క నక్ష,మ్యాప్,హద్దుల నిర్ణయం

పటిష్టంగా భూ రికార్డులు

భూమి ఆక్రమణలకు తావు లేకుండా భూ భారతి భూ రీసర్వే కార్యక్రమం

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



## పోటీలో పట్టు వదలని విక్రమార్క అభ్యర్థులు

రామాయంపేట మున్సిపాలిటీలో ఉత్కంఠ పోరుకు రంగం సిద్ధం,,,,

, మాజీ మండల అధ్యక్షులు యువ నాయకులు గతంలో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన అభ్యర్థులు,,,,,

ప్రతివాడులో గట్టి పోటీ ఇచ్చేందుకు ప్రధాన పార్టీల అభ్యర్థుల ఎంపిక,,,,

, ఎక్కడ కూడా ఊహకందని గెలుపు ఓటములు,,,,,

2లో



## అభివృద్ధి పనులపై సిర్గాపూర్ ఎంపీడీవో సమీక్ష

**సిర్గాపూర్ జనవరి 29(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక కార్యాలయంలో గురువారం అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో శారదా దేవి సమీక్ష జరిపారు. గ్రామంలో సత్వరమే ఉపాధి పనులు ప్రారంభించి, కూలీలకు ఉపాధి కల్పించాలన్నారు. ప్రతి పంచాయతీలో ఇంటి పన్ను, డిఎస్ఆర్ నిర్వహణ సక్రమంగా కొనసాగించాలన్నారు. ఈనెల 31తేది లోగా అన్ని గ్రామాల్లో సీఎం కప్ క్రీడలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో బ్రహ్మయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## తోగర్ పల్లి గ్రామం లో శివ స్వాములు ఆధ్వర్యంలో ఘట్టాభిషేక కార్యక్రమం

## పాములకు అన్నదానం ఏర్పాటుచేసిన గ్రామ సర్పంచ్.దివ్య వాణి ప్రశాంత్ గౌడ్



**కొండాపూర్** ప్రజా జ్యోతి మండల పరిలోని తోగర్ పల్లి గ్రామం లో గురువారం శివ స్వాములు ఆధ్వర్యంలో శ్రీ మహాన్యాస పూర్వక ఘట్టాభిషేక కార్యక్రమం ఎంతో కనుల పండుగ జరిగింది గ్రామం లో 108 కళాశాలతో శివ స్వాములు శ్రీ రాజా రాజేశ్వర దేవాలయం లో అభిషేకం చేశారు.గ్రామం మొత్తం శివ నామస్మరణ తో మారామోగింది ఈ కార్యక్రమనీకి పూజ్య శ్రీ బసవలింగ అవధుత స్వామి హాజరై వారి ప్రవచనలను వినిపించారు. ఇట్టి కార్యక్రమనీకి గ్రామ సర్పంచ్ దివ్య వాణి ప్రశాంత్ గౌడ్ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసారు ఇట్టి ఆధ్యాత్మిక కార్యక్రమం గ్రామం లో నిర్వహించడం చాలా సంతోషం గా ఉందని గ్రామ ప్రజలు సంతోషం గా ఉందని తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు,విట్టల్ రెడ్డి, కిషన్ రావు, టెంట్ బాలు, శివ స్వాములు, ఆంజనేయులు గురు స్వామి, రవి స్వామి శివ నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సరళిని పరిశీలించిన సాధారణ పరిశీలకులు రవికిరణ్ ఐఎఫ్ఎస్





మెదక్ ప్రతినిధి జనవరి 29: (ప్రజాజ్యోతి ) మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి. రవి కిరణ్ (ఐ,ఎఫ్ ,ఎస్) జిల్లా కేంద్రానికి చేరుకున్నారు.ఎన్నికల నియమాల్లో భాగంగా మెదక్ జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు టి రవి కిరణ్ ఐఎఫ్ఎస్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి గురువారం విచ్చేయగా పరిశీలకులు టి రవి కిరణ్ కు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్చం తో స్వాగతం పలికారు.

జిల్లాలో ఎన్నికల తీరును, మున్ని పాలిటీలను, మున్సిపాలిటీలో వార్డుల గురించి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సాధారణ పరిశీలకులు రవి కిరణ్ కు వివరించారు.సాధారణ పరిశీలకులు మెదక్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల సరళిని పరిశీలించనున్నారు.

అనంతరం మెదక్ మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## రైతులకు భూతగాదాలు లేని మెదక్ జిల్లాగా తీర్చి దిద్దాలి

మెదక్ ప్రతినిధి జనవరి 29: (ప్రజాజ్యోతి )జిల్లాను భూ తగాదాలు లేనీ జిల్లాగా తీర్చిదిదలని,ప్రతి భూ కమతానికి సరైన నక్షను,మ్యాప్ ను, హద్దులను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం కోసం మెదక్ మండలంలోని పైలెట్ గ్రామపంచాయతీ అయిన పాషాపూర్ లో బుధవారం గ్రామసభ నిర్వహించారు.భూ భారతి చట్టం భూముల రీసర్వే కోసం నిర్వహించిన గ్రామసభలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, తహసిల్దార్ లక్ష్మణ్ బాబులు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.భూ భారతి చట్టం ద్వారా అన్ని భూ సమస్యల పరిష్కారం అవుతుందని తెలిపారు. పాషాపూర్ గ్రామంలో భూ భారతి చట్టం భూముల రీసర్వే కార్యక్రమం నిర్వహించుకోవడనికి గ్రామ సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. భూ భారతి భూముల రీసర్వే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం రైతులకు పక్కగా భూ హద్దులు, భూమి యొక్క నక్ష, మ్యాప్ లను నిర్ణయించి, పటిష్టమైన భూ రికార్డులను తయారు చేయడమే అని అన్నారు. ప్రతి కమతానికి రీసర్వే చేసి రైతులకు భూ తగాదాలు లేకుండా చూడడమే దీని ముఖ్య ఉద్దేశం అని అన్నారు. డిజిటల్ సర్వే తో హద్దుల నిర్ణయించి ,అక్షాంశ రేఖాంశాలతో సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఈ సర్వే తో భూ హద్దులు చెరిగి పోకుండా ఉంటాయని, భూమి ఆక్రమణలకు గురి కాకుండా ఉంటుందన్నారు. ఈ రీసర్వే అనంతరం రైతులు భూమిని ఎక్కడకు వెళ్లిన లేదా విదేశాల్లో సైతం తన భూమిని పరిశీలించుకో వచ్చని తెలిపారు.తర్వాత రోజుల్లో ఈ గ్రామాన్ని నమూనాగా తీసుకొని జిల్లాలోని మరో 23 గ్రామాల్లో భూ భారతి భుముల రీసర్వే చేసి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామన్నారు.జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. గ్రామంలో ఉన్న భూములాన్ని రీసర్వే చేసి భూమి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్... ప్రజలు, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## బి.వి.ఆర్.ఐ.టి.లో అంతర్జాతీయ విద్యా సదస్సు

నర్సాపూర్ జనవరి 29 (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని బి.వి. రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలను కెనడాలోని యూనివర్సిటీ ఆఫ్ న్యూ బ్రన్స్విక్ ప్రతినిధి డా. కెన్నెత్ కెంట్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ఆయన 'రీసెర్చ్ ఎథిక్స్' అనే అంశంపై ప్రత్యేక ఉపన్యాసం ఇచ్చారు. పరిశోధన రంగంలో అనుసరించాల్సిన పద్ధతులు, అకడమిక్ ప్రచురణల్లో పాటించాల్సిన విలువలను ఆయన వివరించారు. అనంతరం కెనడాలో మాస్టర్స్, పీహెచ్‌డీ చదవాలనుకునే విద్యార్థులకు ఉన్న అవకాశాలను, పరిశోధన స్కాలర్‌షిప్‌ల గురించి అవగాహన కల్పించారు. ఐటీ రంగంలోని ఆధునిక మార్పులు, ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో వస్తున్న కొత్త ఆవిష్కరణలపై అధ్యాపకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, డైరెక్టర్ డా. లక్ష్మీ ప్రసాద్, ఇండస్ట్రీ రిలేషన్స్ డైరెక్టర్ సతీష్ చంద్ర, డీన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోటీలో పట్టు వదలని విక్రమార్క అభ్యర్థులు

**రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 29,,,,,**

రామాయంపేట రాజకీయాల్లో ఎక్కడ కూడా ఒకే వైపు అవకాశాలు నల్లేరు మీద నడక అనేది అగుపించడం లేదని పరిశీలకులు అంటున్నారు.కాంగ్రెస్ పార్టీకి గట్టి పట్టు దొరికిన సుల్భంగానే అధికారం లభిస్తుందని అనుకుంటున్నా ఏమాత్రం వెనుకకు తగ్గకుండా బి ఆర్ఎస్ పార్టీ కూడా గట్టి పోటీ ఇచ్చే అభ్యర్థులను ఎంపిక చేయడంలో సఫలీకృతమైంది. ముఖ్యంగా 9వ వార్డులో బీసీ జనరల్ రాగా దేవుని రవి తనకంటూ ఒక ప్రత్యేకమైన ప్రజలకు వరాలు ప్రకటించడం ఇతర అభ్యర్థులకు కలవర పెట్టింది కానీ మరో అభ్యర్థి ఒక అడుగు ముందుకేసి వార్డ్ ఓ ట ర్లకు ఉచిత మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం కాంగ్రెస్ అభ్యర్థులకు కూడా సామాజిక వర్గం నాయకుల మద్దతు ఉన్న బలమైన పోటీకి సిద్ధం కావాల్సి ఉంది. ఎనిమిదో వార్డులో గతంలో అప్పటి పై బలమైన పోటీ ఇచ్చి ఓడిపోయిన శంకర్ గౌడ్ సానుభూతితో గట్టిగా అన్న సంకేతం ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ మాత్రం అంతా ఈజీగా గెలుపు కాకుండా ప్రఖ్యాత సివిల్ ఇంజనీర్ జొన్నల బాలును రంగంలోకి దించింది పదో వార్డ్ లో కూడా బలమైన అభ్యర్థులు పోటీకి దిగుతున్నారు. భవాని చింతల యాదగిరి మళ్లీ కాంగ్రెస్ నుండి పోటీ చేస్తుండగా వస్త్రార వ్యాపారి మధ్యల రమేష్ బి ఆర్ ఎస్ అభ్యర్థిగా దోమకొండ రాములు బడా వ్యాపారిని రంగంలోకి దించడం పసందైన పోటీకి కనువిందు చేస్తుందని ప్రజలు అనుకుంటున్నారు. రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులను ఉత్కంఠ పోటీకి రంగం సిద్ధమైంది స్వల్ప మెజార్టీతో ఓటమి పొందిన పట్టువదలని విక్రమార్కులు కొందరైతే గత అధికారంలో ఉన్న పార్టీ నుండి కాంగ్రెస్కు మారిన అతిరథ మహారతులు చక్రం తిప్పే అపరచానిక్యులు తెర వెనుక నాటకాన్ని రక్తి కట్టించేందుకు సిద్దమయ్యారు



## 35 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన బంగారు సిరి వెన్నెల, కృష్ణ

**కొండాపూర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి పట్టణం 35 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా బంగారు సిరి వెన్నెల కృష్ణ గురువారం మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ దాఖాలు చేశారు. ఈ సందర్భంగా బంగారు సిరి వెన్నెల బంగారు కృష్ణ మాట్లాడుతూ విద్యావంతుడిగా సమస్యల పై అవగాహనా ఉన్న వ్యక్తి గా 35 వ వార్డు సమగ్ర అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను కావున కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, ఉద్యోగులు ప్రజలు అందరు ఆశీర్వదించి గెలిపించాలని విజ్ఞప్తి.. ఈ కార్యక్రమంలో తాటిశెట్టి సంతోష్ కుమార్, నర్సింలు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలను విధిగా పాటించాలి నామినేషన్ల ప్రక్రియ పరిశీలనా అదనపు ఎస్పి మహేందర్ రెడ్డి





నర్సాపూర్ జనవరి 29 (ప్రజాజ్యోతి) ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు విధిగా పాటించాలని జిల్లా అదనపు ఎస్పి మహేందర్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కొనసాగిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను అదనపు ఎస్పీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ కోసం చేసిన ఏర్పాట్లను, కార్యాలయం వద్ద భద్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. అదనపు ఎస్పీ వెంట నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్, సీఐ జాన్ రెడ్డి, తహశీల్దార్ శ్రీనివాస్, సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ కుమార్ రెడ్డి, అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫుడ్ పాయిజన్ అయిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి

### విద్యార్థులు అస్వస్థతకు గురైన నిర్లక్ష్యం వహించిన అధికారుల పైన చర్యలు తీసుకోవాలి

### ఉపాధ్యాయులు రాజకీయ చేయకుండా విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి



**నారాయణఖేడ్ :జనవరి 29 (ప్రజా జ్యోతి)** మండలం వెంకటాపూర్ గ్రామం లో ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులకు అస్వస్థతకు గురయ్యారని దీనికి పూర్తిగా బాధ్యత అధికారులేనని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొటారి నర్సింలు అన్నారు. విద్యార్థుల బాగోగులు చూసుకోవలసిన అధికారులే రాజకీయాలు చేస్తున్నారని, విద్యార్థులకు మెరుగైన విద్య అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యార్థుల పట్ల అశ్రద్ధ వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు ధరలు కనుగుణంగా మెస్ పెంచి మెరుగైన ఫుడ్ అందించగలిగితే ఫుడ్ పాయిజన్ జరిగేది కాదని, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులు రాజకీయాలు చేయకుండా విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించాలని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వమిస్తున్న జీతం అది ప్రజలదేనని అన్నారు. తిన్న తర్వాతనే ఇది పదాలు ఉపాధ్యాయులు భోజనం తిన్న తర్వాతనే విద్యార్థులకు భోజనం ఇవ్వాలని నిబంధన ఉన్న ఏ ఒక్కరు పాటించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం వల్లనే ఈ ఘటన జరిగిందని అన్నారు. వెంటనే ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు భోజనం చేసిన తర్వాతనే విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పూలే సెవ సమితి డివిజన్ అధ్యక్షులు యస్, నర్సింలు. కెవిపియస్ జిల్లా సహాయ కార్యదర్శి యస్ గణపతి. పాల్గొన్నారు.

# రెండో రోజు జోరుగా అభ్యర్థులు హుషారుగా నామినేషన్ లు







**కాంగ్రెస్ టిఆర్ఎస్ బిజెపి ఇండిపెండెంట్ లు నామినేషన్లు ,,,,,, 51 నామినేషన్లు దాఖలు,,,, ప్రజా దర్బార్**

మెదక్ జిల్లా ప్రతినిధి, జనవరి 29 రామాయంపేట మున్సిపాలిటీకి పోటీలు కౌన్సిలర్ అభ్యర్థులు బుధవారం నామినేషన్ల పర్వం మొదలు కాగానే మందకొండ గా మొదటి రోజు ఏడు నామినేషన్ మాత్రమే నమోదయ్యాయి కానీ గురువారం జోరుగా ఊపందుకున్నాయి 51 నామినేషన్లు వివిధ ప్రధాన పార్టీల ప్రధాన అభ్యర్థులు కూడా నామినేషన్లు దాఖలు చేశారు నామినేషన్ దాఖలు చేసిన వారిలో మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు ఏడో వాడి నుండి అతని సతీమణి లావణ్య బుధవారం ఒక సెట్టు ఒకటో వార్డ్ నుండి ఓసీ జనరల్ నుండి దాఖలు చేయడం జరిగింది గురువారం కూడా భార్య భర్తలు ఇద్దరూ ఏడో వాడి నుంచి ఒకరు ఒకటో వారి నుంచి ఒకరు నామినేషన్ దాఖలు చేశారు బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు జంగంపల్లి శంకర్ గౌడ్ ఏడో వార్డ్ నుండి నామినేషన్ దాఖలు చేశారు ంి 11వ వార్డ్ నుండి మాజీ వైస్ చైర్మన్ మండల మాజీ అధ్యక్షురాలు కుటుంబం నుండి పుట్టి భాగ్యరేఖ అక్షయ్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఏసు గారు రమేష్ రెడ్డి తన సతీమణితో కలిసి ఐదో వార్డ్ లో కాంగ్రెస్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు ఆరో వార్డ్ నుండి పుట్టి సందీప్ కాంగ్రెస్ అభ్యర్థిగా 11వ వార్డ్ నుండి గుడాల లింగం సతీమణితో నామినేషన్ దాఖలు చేశారు తొమ్మిదవ వార్డ్ నుండి దేవుని రవి దాఖలు చేశారు మూడో వాడి నుండి బిజెపి నాయకుడు భాను ఆయన సతీమణితో నామినేషన్ వేయించారు ఎనిమిదవడు బిఆర్ఎస్ ప్రముఖ సివిల్ ఇంజనీర్ జొన్నల బాలు నామినేషన్ 9 వాడు బసన్నపల్లి మల్లేశం నామినేషన్ దాఖలు చేశారు

# విద్య వ్యవస్థ పై ప్రభుత్వం చిన్న చూపు.. తరచూ ఘటనలు మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ జనవరి 29( ప్రజా జ్యోతి) విద్య వ్యవస్థ పై ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని తరచూ ఘటనలు దీనికి కారణమని మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి తెలిపారు.పిల్లల జీవితాలతో చెలగాటమాడుతు విద్యార్థుల కు అన్యాయం అవుతుందాన్నారు. నారాయణఖేడ్ నియోజకవర్గం లోని వెంకటాపూర్ గ్రామంలో స్కూల్లో జరిగిన ఫుడ్ పాయిజన్ లో 47 మంది విద్యార్థులు అస్వస్థతకు గురి అయ్యారని, నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించి వారికి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. అనంతరం మాట్లాడుతూ.... విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ పూర్తిగా విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నారని తెలిపారు.

ఈ నియోజకవర్గంలో ఎంపీ, ఎమ్మెల్యే ఉండి విద్యార్థులు గురించి విద్యా వ్యవస్థ గురించి పట్టించుకున్న పాపాన పోలేదు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, సర్పంచ్ వెంకటేశం,మాజీ సర్పంచులు సంగప్ప, సాయిలు, రాజు నాయక్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్ ముదిరాజ్, నాయకులు సత్యం, సాయిలు,రాములు, చింటూ నరేష్, రాములు, అంబదాస్, లక్ష్మణ్, శ్రీను, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.



# టిఆర్ఎస్ ప్రభుత్వం ల కబ్జా కాంగ్రెస్ ప్రభుత్వంలో విముక్తి

## - విలేకరులకు బెదిరింపు కాల్స్ - సంవత్సరం క్రితం మనోహరాబాద్ ఎస్సై కబ్జార్లతో ఒప్పందం కుదిరించారు ఇప్పటివరకు న్యాయం జరగకపోవడంతో ప్రభుత్వ భూమిగా మారింది ఎస్సై పై చర్యలు చేపట్టాలని గ్రామ?

**- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సన్నిధి అని ప్రజల ప్రభావం కోరుతున్నారు**

**- ఇప్పటికైనా కొండాపూర్ 144 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమి మీద గుర్తించి గ్రామ ప్రజలకు నిరుపేదలకు న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతున్నారు.**



మనోహరాబాద్, జనవరి 28 ( ప్రజా జ్యోతి )
మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని 144 సర్వే నెంబర్లు కారికాత భూమిగా ఉన్న దొరల భూమి కొందరు రిలేటర్లు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకొని గ్రామ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి గొర్ల దొడ్లను గేదెల పెంటలను ఎత్తివేశారు. ఇదిలా ఉండగా 2021 లో ఉన్న తాసిల్దార్ బిక్షపతి అప్పట్లో ఎఫ్ డి సి చైర్మన్ గా పనిచేస్తున్న టిఆర్ఎస్ పార్టీ వ్యక్తిగా ఉండి ఫోన్ లో ఈ భూమి రిజిస్ట్రేషన్ చేయాలని తన అంచర్లపై రేషన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. అయినా టిఆర్ఎస్ ప్రభుత్వంలో అబ్జర్వ్ చేసిన కొండాపూర్ గ్రామ భూమి 11.37 గుంటల భూమి అప్పటి దొర ఆయన నరేంద్ర ప్రసాద్ పేరుతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకొని అక్రమంగా ముందుకొచ్చిన వారిపై చర్యలు చేపట్టకుండా ప్రభుత్వం పనిచేసింది టిఆర్ఎస్. ఇప్పుడు నిరుపేదల కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఆ భూమిలో నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేసి తన కృషి చాటుకోవాలని పలువురు కోరుతున్నారు. గ్రామస్తులు రెండు మూడుసార్లు ప్రహరీ కూడా ఏర్పాటు చేయగా దాన్ని కులగొట్టి మా భూమి అనే వ్యక్తిగా గ్రామస్తులు వ్యవహరిస్తే వారిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసి భయభ్రాంతులకు గురి చేశారు. ఏం తెలియని అమాయక ప్రజలు పోలీస్ కేసు అనే భయంతో గొర్రెలదొడ్డులను పెంటలను తొలగించారు. ఈ మధ్యలో ఓ అధికారి ఇన్వాల్వ్మెంట్ అయి గోడ నిర్మాణానికి అనుకున్న వ్యక్తులను ఉపయోగించుకొని గూఢ నిర్మాణం ఏర్పాటు చేసి ఏడాది కావస్తున్న వారికి పారితోషికంగా చెప్పిన మాట తప్పి ఇష్టారాజ్యంగా నేనే పటేలు నేనే పట్వారి అన్న విధంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. పోలీస్ ఎందుకు జోక్యం చేసుకుందో కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టి వెంటనే తీసుకోకపోతే గ్రామ ప్రజలు రోడ్డుపైకి వచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రజా జ్యోతి గతంలో పలు బినామీల పేరుతో?? ఈ భూమిని వ్యవహరిస్తున్నారన్నంతో?? పోలీసులు పిలిచి విలేకర్ అయి ప్రజా జ్యోతి విలేకర్ తో పాటు కథనాలు రాయొద్దంటూ గ్రామంలో ఉన్న వ్యక్తులను మనోరబాద్ ఎస్సై కాంప్రమైజ్ చేస్తూ సెటిల్మెంట్ చేశారు చేసి ఇప్పటివరకు రెండు సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటివరకు న్యాయం జరగకపోవడంతో.. అదృష్టవశత్తు అంటూ ఈ భూమి ప్రభుత్వ భూమిని మారడంతో గ్రామానికి కావాలని గ్రామ ప్రజలతో పాటు పలువురు గ్రామ ప్రజల కోరుతున్నారు.



# సర్పంచుల ఫోరమ్ అధ్యక్షురాలికి సన్మానం

## పిహెచ్సి డాక్టర్, సిబ్బంది ఆధ్వర్యంలో

రేగోడు ప్రజా జ్యోతి జనవరి 29: రేగోడ్ మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా చోటు మియా లకు డాక్టర్లు వికాస్, శ్వేతా ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిహెచ్సి లో ఉన్న సమస్యలను సర్పంచ్ దృష్టికి తేవడంతో సానుకూలంగా స్పందించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ దృష్టికి తీసికెళ్ళి సమస్యలను తమ వంతుగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. నూతన సర్పంచ్ కు సిబ్బంది తో కలిసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళి, సిబ్బంది ఈశ్వర్ గౌడ్, మజర్ కమల్, ఏఎంసి డైరెక్టర్ ఫాజిల్, మెడికో సిబ్బంది మౌనిక, పరిమిల, పద్మ, అనిల్, 108 సిబ్బంది ఏ. మహేష్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

# అటహాసంగా సీఎం కప్ క్రీడలు ప్రారంభం

## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి




## సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా

ప్రజా జ్యోతి రేగోడు జనవరి 29:- రేగోడ్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు సీఎం కప్పు క్రీడా పోటీలను మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటు మియా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని వారు పిలుపునిచ్చారు. గ్రామీణ క్రీడాకారులలోని నైపుణ్యాన్ని వెలికితీయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పోటీలను నిర్వహిస్తోందని తెలిపారు. సీఎం కప్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు జిల్లా స్థాయి క్రీడలకు ఎంపిక చేసి పంపించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, పీసీసీ సభ్యుడు ఎం. కిషన్, మాజీ జడ్పీటీసీ రాజేందర్ పాటిల్, ఎస్సై పోచయ్య, ఎంఈఓ గురునాథ్, కాంప్లెక్స్ హెచ్ఎం సుశీల, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఫాజిల్, లక్ష్మణ్, నాయకులు జి.భాస్కర్, మోహన్ రెడ్డి, జ్ఞానేశ్వర్, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# విటలేశ్వరుని లీల జగతికి మోక్షం

## భక్తి మార్గంతోనే ప్రజలకు శాంతి కరణ్ మహారాజ్ అశీస్సుల తోనే నా జన్మ పవనం గుఱ్ఱపు మచ్చేందం





**నారాయణఖేడ్ జనవరి 29 (ప్రజా జ్యోతి)**
మహారాష్ట్ర రాష్ట్రంలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం పండరీపూర్ శ్రీ విఠోబా రుక్మిణి దేవాలయంలో మాఘ మాసం సందర్భంగా నిర్వహిస్తున్న పవిత్ర పాదయాత్ర కార్యక్రమానికి జి ఎం ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి ఆర్ ఎస్ పార్టీ ప్రముఖ నాయకులు గుఱ్ఱపు మచ్చేందర్ పాల్గొని ప్రముఖ ఆధ్యాత్మిక వెత్తలు ( మా రాజులు ), భక్తులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ ని దర్శించుకుని వారి ఆశీర్వాదాలను స్వీకరించారు.
ఈ పవిత్ర కార్యక్రమంలో నారాయణఖేడ్ మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, వెంకట్రాం రెడ్డి స్వామి, నారాయణఖేడ్ బి ఆర్ ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు రుద్రారం మాజీ సర్పంచ్ ప్రభాకర్,నారాయణఖేడ్ మండల రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు నమ్లిమేట్ మాజీ సర్పంచ్ సత్యపాల్ రెడ్డి,ధామర్గిద్దా మాజీ ఎంపిటిసి సాయిలు, ధామర్గిద్దా మాజీ సర్పంచ్ శంకర్ సాగర్,గంగపూర్ మాజీ సర్పంచ్ నారాయణ సాగర్, నాయకులు గుఱ్ఱపు జ్ఞానేశ్వర్, గుఱ్ఱపు జలంధర్,పత్తి రామకృష్ణ,కర్ణం రాజు,సంజు, నాగిరెడ్డి,ఆర్ ఎం పి రమేష్, హన్మండ్లు,ఉప్పరి తుకారాం, సాయిలు, రాజు, పండరి, సాయిలు, తదితర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. పండరీపూర్లో నిర్వహిస్తున్న ఈ పవిత్ర పాదయాత్రలో వేలాది మంది భక్తులు, అనేక మంది ఆధ్యాత్మిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుఱ్ఱపు మచ్చేందర్ మాట్లాడుతూ.... విటలేశ్వరుని లీల జగతికి మోక్షం భక్తి మార్గంతోనే ప్రజలకు శాంతి గజేంద్ర మహారాజ్ అశీస్సుల తోనే నా జన్మ పవనం అయిందనన్నారు. ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవాభావం కలిసినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని, ఇటువంటి పుణ్యక్షేత్రాల్లో జరిగే ప్రజల్లో ఐక్యత, శాంతి, మానవత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.



## అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో పోటా పోటీగా నామినేషన్లు

### రెండవ రోజు 45 నామినేషన్లు దాఖలు

**అందోలు, జనవరి29, (ప్రజాజ్యోతి):** అందోల్ –జోగిపేట మున్సిపల్ పరిధిలో నామినేషన్ల పర్వం పోటా పోటీగా కొనసాగుతోంది. మొదటి రోజు అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో 18 నామినేషన్లు దాఖలు కాగా రెండవ రోజు 45 నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రధాన పార్టీల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగుతున్న నామినేషన్ల పర్వంలో రెండవ రోజు కాంగ్రెస్ పార్టీ నుండి 14 నామినేషన్లు, బిజెపి నుండి మరో 14 నామినేషన్లు రాగా బిఆర్ఎస్ పార్టీ నుండి 11 నామినేషన్లు వచ్చాయి. ఇతరుల నుండి మరో 06 నామినేషన్లు వచ్చాయి. శుక్రవారం నామినేషన్లు వేసేందుకు చివరి రోజు కావడంతో పోటీలో ఉండే అభ్యర్థులు భారీ ర్యాలీలతో బల ప్రదర్శన చేస్తూ నామినేషన్లు వేసే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ఇప్పటికీ కొన్ని వార్డుల్లో అభ్యర్థులు ఖరారు కాకపోవడంతో ఆ వార్డుల అభ్యర్థుల ఎంపిక పట్ల ఆయా పార్టీల నాయకులతో పాటు పట్టణ ప్రజల్లో ఆసక్తి నెలకొంది. అధికార పార్టీకి చెందిన నాయకుల మధ్య పోటీ అధికంగా ఉన్న వార్డుల్లో నాయకుల మధ్య రాజీ కోసం మధ్యవర్తిత్వం జోరుగా సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు పెట్టిన అక్రమ కేసులో

### జహీరాబాద్ కోర్టుకు హాజరైనా బిఆర్ఎస్ నాయకులు

జహీరాబాద్, జనవరి 29( ప్రజా జ్యోతి న్యూస్ )నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ సీనియర్ నాయకులు నామా రవి కిరణ్, కొమారి జగదీష్, ఆనందం, ఎర్రోళ్ల శివప్ప, రాథోడ్ భీం రావ్, హీరు రాథోడ్ లు జహీరాబాద్ పట్టణం లోని కోర్టులో హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో 19.07.2025 నాడు సెట్విన్ సంస్థకు సంబంధించిన అధికారిక కార్యక్రమం నిర్వహించి స్టేజి బ్యానరులో దళిత ఎంఎల్ఏ అని జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఫోటో ఎందుకు వేయలేదు అని కార్యక్రమం అయి పోయిన తర్వాత అక్కడి అధికారులను అడిగి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.ఇదే విషయాన్ని అదునుగా భావించి కాంగ్రెస్ నాయకులూ పోలీసులపై ఒత్తిడి చేయించి మాపై బలవంతంగా కేసులు పెట్టించి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయ వ్యవస్థ పై మాకు పూర్తి విశ్వాసం ఉందని తప్పకుండ చివరకు న్యాయమే గెలుస్తుందని వారు తెలిపారు.



## నేటికి నామినేషన్ల స్వీకరణ చివరి రోజు

### రెండో రోజు 74 నామినేషన్లు స్వీకరణ

**జహీరాబాద్, జనవరి 29( ప్రజా జ్యోతి న్యూస్)**
పట్టణ పురపాలక పరిధిలో పురపాలక ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారం చివరి రోజు జరగనుందని మున్సిపల్ కమిషనర్ జైత్‌రామ్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. అభ్యర్థులు తమతో పాటు కేవలం ఇద్దరు వ్యక్తులను తీసుకురావాలని, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 100 మీటర్ల లోపల సెల్ ఫోన్లను వాడకూడదని, వారు పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ శుక్రవారం చివరి రోజు జరగనుందని మున్సిపల్ కమిషనర్ జైత్‌రామ్ తెలిపారు. అభ్యర్థులు తమతో పాటు కేవలం ఇద్దరినే తీసుకు రావాలని, అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల పరిసరంలో 100 మీటర్ల లోపల సెల్ ఫోన్లను వాడకూడదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెండో రోజు నామినేషన్ల స్వీకరణ జోరుగా సాగింది. గురువారం మొత్తం 74 నామినేషన్లు దాఖలైనట్లు విడుదల చేసిన పత్రిక ప్రకటనలో కమిషనర్ తెలిపారు. ఉదయం నుంచే నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సందడినెలకొంది.పార్టీల వారీగా నామినేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి: కాంగ్రెస్ 37, బీఆర్ఎస్ 22, బీజేపీ 7, ఎంఐఎం 1, ఇండిపెండెంట్లు 6, ఇతరులు 1.నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని అధికారులు తెలిపారు.



## మొదటి సెట్ నామినేషన్ వేసిన తుపాకుల మీనా సునీల్ కుమార్

### -భారీ ర్యాలీతో శుక్రవారం 2వ సెట్టు నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు

**అందోలు, జనవరి29, (ప్రజాజ్యోతి):** అందోలు–జోగిపేట మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు నుండి తుపాకుల మీనా సునీల్ కుమార్ గురువారం మొదటి సెట్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా మీనా సునీల్ కుమార్ మాట్లాడుతూ.. మొదటి సెట్ నామినేషన్ కొంతమంది వ్యక్తులతో కలిసి వేయడం జరిగిందని, వార్డు సభ్యులు, అభిమానుల కోరిక మేరకు శుక్రవారం భారీ ర్యాలీతో రెండవ సెట్టు నామినేషన్ వేయనున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు హౌసింగ్ బోర్డ్ కాలనీ టీటీడీ కళ్యాణ మండపం నుండి భారీ సంఖ్యలో బయలుదేరి 9వ వార్డ్ కాలనీ ప్రజల మధ్య నుండి మున్సిపల్ ఆఫీసు వరకు ర్యాలీ ఉంటుందన్నారు. శుక్రవారం జరిగే రెండవ సెట్ నామినేషన్ ర్యాలీలో అభిమానులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని నామినేషన్ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం మొదటి సెట్ నామినేషన్ వేసిన సందర్భంగా తుపాకుల మీనా సునీల్ కుమార్ లతోపాటు, శేఖర్, కన్నా అనిల్, రాజు, సంతోష్, రెడ్డిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిలో చేరిన 12 వార్డు యువత

### -సుజాత శివశంకర్ ల ఆధ్వర్యంలో పార్టీలో చేరిక

**అందోలు, జనవరి29, (ప్రజాజ్యోతి):** అందోలు–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు యువత సుజాత శివశంకర్ ల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బిజెపి పార్టీలో చేరారు. పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ గౌడ్, గోపనపల్లి శివశంకర్, గాజుల అనిల్, రవిశంకర్, బస్వరాజ్ పాటిల్ ల సమక్షంలో అందోల్ నియోజకవర్గం బిజెపి పార్టీ సీనియర్ నాయకులు జగదీశ్వర్ పాటిల్ 12వ వార్డు యువకులు ఊస సాయి, మహేందర్, రమేష్, సాయిబాబా, మాసగోని సాయి, బీర్ల శివశంకర్, శ్రీశైలం తదితరులను కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ పాటిల్ పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. అనంతరం పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ 12వ వార్డు కౌన్సిలర్ గా సుజాత శివశంకర్ ల గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుజాత శివశంకర్ లు తాము గెలిస్తే వార్డు రూపు రేఖలు మారుస్తామంటూ, వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దామంటూ విడుదల చేసిన మేనిఫెస్టో, అభివృద్ధి పట్ల వారికి ఉన్న నిబద్ధత తమను పార్టీ వైపు ఎంతగానో ఆకర్షించాయని అన్నారు. అభివృద్ధి పట్ల విజన్ ఉండి, స్థానికంగా తమకు అందుబాటులో ఉంటున్న ఉన్నత చదువులు చదివిన సుజాత శివశంకర్ లను కౌన్సిలర్ గా గెలుపించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు.







## విద్యార్థులు ఆశ్రస్థకు గురైతే అధికారులదే బాధ్యత మళ్లీ పునరుత్తం కాకుండా అధికాలు చర్యలు తీసుకోవాలి ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

**నారాయణఖేడ్ జనవరి 29 (ప్రజా జ్యోతి)**

నారాయణఖేడ్ జనవరి 29 (ప్రజా జ్యోతి) నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులు మధ్యాహ్నం తినే భోజనంలో ఫుడ్ పాయిజన్ కావడంతో విద్యార్థులు అస్వస్థకు గురికావడంతో ఖేడ్ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన విషయం తెలుసుకొని హుటాహుటిన ఆసుపత్రికి వెళ్లిన నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆసుపత్రికి వెళ్లి పిల్లలను పరామర్శించి వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి సూచించారు. ఇలా జరగడానికి గల కారకులపై చర్యలు తీసుకోవాలని ఇలా జరగడానికి గల కారణాలు అడిగి తెలుసుకోవాలని విద్యా అధికారులకు సూచించారు. అలాగే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు మీ పిల్లలకు ఏలాంటి హాని జరగదని వారికి మెరుగైన వైద్యం అందిస్తారని, విద్యార్థుల యొక్క తల్లితండ్రులకు ధైర్యం చెప్పరూ ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి డాక్టర్ జి.రమేష్, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ ప్రజలు, మరియు విద్యాధికారులు, వైద్యులు చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.



# ఉపాధి చట్టాన్ని దెబ్బతీసే "విబి జీ రామ్ జీ చట్టాన్ని" రద్దు చేయాలి

**ఫోటో క్యాప్చర్ రద్దు చేయాలి**

**ఉపాధి కూలీల జోలికి వస్తే మోడీ ప్రభుత్వానికి గుణపాఠం తప్పదు**

**రోజుకు రూ.600 కూలి రేటు పెంచాలి, 200 పని దినాలు కల్పించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్**



కొండాపూర్ ప్రజా జ్యోతి మండల పరిధిలోని సీతారాంకుంట తండాలో ఉపాధి కూలీలతో సిపిఎం బృందం పర్యటన చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్యం మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం 2025, విబి జి – రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకరమైన నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని వారు అన్నారు, కార్మిక,ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు, గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దుచేసి విబి జి – రామ్ జీ స్కీమ్ ను తెచ్చి రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపిందాని మండిపడ్డారు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శ్రామిక వర్గాలను మోడీ ప్రభుత్వం చావు దెబ్బ కొట్టిందని అన్నారు, ఉపాధి హామీ చట్టాన్ని దెబ్బతీసే విబి జీ రామ్ జీ చట్టంనీ రద్దు చేయాలని కోరారు, రోజుకు ఉపాధి కూలీలకు రూ 600 పెంచాలని డిమాండ్ చేశారు, ఫోటో క్యాప్చర్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి కోరారు, అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజనం, ఐకెపి వివో ఏ, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్ లాంటి స్కీం లలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం గుర్తించలేదని వారు మండిపడ్డారు, కార్మికులకు నష్టం చేసే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం మరో పోరాటానికి సిద్ధం కావాలని, సమ్మెతోనే పాలకవర్గానికి సమాధానం చెప్పాలని ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కొండాపూర్ మండలంలోని కార్మిక వర్గం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికుల హక్కులను కాపాడుకునేందుకు కార్మిక వర్గం ఐక్యంగా తిరుగుబాటు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కొండాపూర్ మండల కార్యదర్శి రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ఉపాధి కూలీలు సుభాష్, మానేయ,శంకర్, రాజమ్మ, సావిత్రి, లక్ష్మి, జిమ్కు, బాయ్ లాస్కీ, బాబి,చంద్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా.. ఉచిత వైద్య శిబిరం

## సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, సర్పంచ్ మురళి గౌడ్



నర్సాపూర్/శివంపేట (ప్రజాజ్యోతి) మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరానికి గ్రామస్థుల నుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ బుర్ర మురళి గౌడ్ కంటి వైద్య నిపుణులు డాక్టర్ సురేష్‌ను శాలువాతో మాట్లాడారు.. గ్రామ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతోనే ఇటువంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉచిత శిబిరాలను నిర్వహిస్తామని, ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సులోచన నరసింహారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు రాఘవరెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, వార్డు సభ్యులు పిల్లి మధు, బుర్ర సతీష్, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి డాక్టర్ రమేష్ ను కోరిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్

**నారాయణఖేడ్ జనవరి 29 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం తీసుకున్న అనంతరం పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురై అస్వస్థతకు లోనయ్యారు. విషయాన్నీ తెలుసుకున్న వెంటనే విద్యార్థులను ఖేడ్ పట్టణంలోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన సమాచారం అందుకున్న వెంటనే ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ పీసీసీ సభ్యులు కే. శ్రీనివాస్ ఆసుపత్రికి చేరుకుని బాధిత విద్యార్థులను పరామర్శించారు. విద్యార్థులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను కోరారు.

ఈ ఘటనకు కారణమైన అంశాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యా అధికారులను నాగేష్ శెట్కార్ ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి, పిల్లలకు ఎలాంటి ప్రమాదం లేదని, ప్రభుత్వం తరఫున పూర్తి స్థాయి వైద్యం అందిస్తామని ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ కోప్షన్ సభ్యులు రసీద్,దిశ కమిటీ సభ్యులు ప్రకాష్ రాథోడ్, బీసీ అధ్యక్షులు సాయిలు పటేల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు, వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, బూసి రెడ్డి, గ్రామ ప్రజలు, విద్యాధికారులు, వైద్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.